కార్మికశాఖ డిప్యూటీ కమిషనర్ మృతికి సంతాపం

సంతాపం తెలుపుతున్న అధికారులు

నిజామాబాద్ స్పోర్ట్స్/ ఖలీల్‌వాడి, జనవరి 8 : నిజామాబాద్ జిల్లా కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ శివశంకర్ మృతిచెందడంపై జిల్లా అధికార యంత్రాంగం సంతాపం వ్యక్తం చేసింది. 2021 ఫిబ్రవరిలో నిజామాబాద్ జిల్లాలో లేబర్ డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన రవిశంకర్.. క్యాన్సర్ వ్యాధికి గురై చికిత్సపొందుతూ ఈ నెల 6వ తేదీన మృతిచెందారు.ఆ యన మృతికి సంతాపం తెలుపుతూ కలెక్టరేట్‌లో శివశంకర్ చిత్రపటానికి కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, యాదిరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, డీఆర్డీవో చందర్, డీపీవో జయసుధ, నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్, కార్మిక శాఖ అధికారి యోహాన్, ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు సోమవారం పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. శివశంకర్ అందించిన సేవలను కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

జాతీయస్థాయి కథల పోటీలకు 'విజయ్' విద్యార్థిని

ఖలీల్‌వాడి, జనవరి 8 : నగరంలోని విజయ్ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని ఎస్. హారిక బాలసాహిత్య పురస్కారానికి ఎంపికైంది. బడిపిల్లల రచనల్ని ప్రోత్సహించడానికి, భాషాసాహిత్యంపై అభిరుచి, ఆసక్తిని పెంచడానికి నిర్వహించిన కథల పోటీల్లో హారిక రాసిన 'స్నేహితురాలి త్యాగం' కథ జాతీయస్థాయి కథల పోటీలకు ఎంపికైనట్లు బాలసాహిత్య సంస్థ వ్యవస్థాపకుడు, చందమామ కథకుడు మాచిరాజు కామేశ్వర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ అమృతలత, ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

రుద్రూర్, జనవరి 8 : పొతంగల్‌లోని మంజీర శివారు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు సోమవారం పట్టుకున్నారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను కోటగిరి ఎస్సై సందీప్ తన సిబ్బందితో కలిసి పట్టుకొని, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి భూమిపూజ

సిరికొండ, జనవరి 8 : మండల కేంద్రంలోని లంక రామలింగేశ్వర ఆలయ ప్రాంగణంలో మరుగుదొడ్ల నిర్మాణ పనులకు వీడీసీ, ఆలయ కమిటీ సభ్యులు సోమవారం భూమిపూజ చేశారు. పది మరుగుదొడ్ల నిర్మాణానికి సిరికొండకు చెందిన దివంగత మాజీ సర్పంచ్ దువ్వూరి నర్సారెడ్డి కుమారుడు సంజీవ్‌రెడ్డి ముందుకు వచ్చి, నిర్మాణం చేయిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ, వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు నిలిపివేయాలని నోటీసు అందజేత

జక్రాన్‌పల్లి, జనవరి 8 : మండలకేంద్రంలోని ఆదర్శ రజక సంఘ సభ్యులు గ్రామంలోని సర్వేనంబర్ 913లో చేపడుతున్న భవన నిర్మాణాన్ని నిలిపివేయాలని సంఘ సభ్యులకు గ్రామపంచాయతీ కార్యదర్శి నరేశ్ సోమవారం నోటీసు జారీచేశారు. భవన నిర్మాణ అనుమతి కోసం సంఘ సభ్యులు గత నెల 11న దరఖాస్తు చేసుకొని, సంబంధిత పత్రాలు జత చేయకపోవడంతో అనుమతి ఇవ్వలేదని పంచాయతీ కార్యదర్శి పేర్కొన్నారు. అయినప్పటికీ నిర్మాణం చేపడుతుండడంతో డిసెంబర్ 16న ఒక నోటీసు, సోమవారం మరో నోటీసు అందజేసినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు సూచించినట్లు పేర్కొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఏర్గట్ల, జనవరి 8: ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ కృషి చేస్తోందని ఎంఈవో ఆంధ్రయ్య అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆయన ఉపాధ్యాయులు, పీఆర్టీటీయూ నాయకులతో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పీఆర్టీయూ మండల అధ్యక్షుడు శేర్ల శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీ కృష్ణ చారి, పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేత



ట్రై సైకిల్‌ను అందజేస్తున్న ఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు

నందిపేట్, జనవరి 8: మండలంలోని కంఠం గ్రామానికి చెందిన జంగం సిద్ధయ్యకు ఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు సోమవారం ట్రై సైకిల్‌ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి గ్రామ పర్యటనకు రాగా తనకు ట్రై సైకిల్ అందజేయాలని దివ్యాంగుడు కోరాడని పేర్కొన్నారు. ట్రైసైకిల్ అందజేయాలని ఎమ్మెల్యే తమకు సమాచారం అందించారని పేర్కొన్నారు. తమ ఫౌండేషన్ పార్టీలకతీతంగా విద్యా, వైద్య సదుపాయాల కల్పనకు కృషిచేస్తుందని సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో చిన్న, భూమేశ్, సంతోష్‌రెడ్డి, సాయి, రవి పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ఆర్మూర్‌టౌన్, జనవరి8: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు, వికసిత్ భారత్ లక్ష్యమని మున్సిపల్ మెప్మా అధికారుల పేర్కొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని పాత బస్టాండ్‌లో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పథకాల వివరాలతో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

'ప్రజావాణి' ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

- **కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు**

ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, అధికారులు

నిజామాబాద్ స్పోర్ట్స్, జనవరి 8 : ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సంబంధిత అధికారులకు సూచించారు. నగరంలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 63 ఫిర్యాదులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, యాదిరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, డీఆర్డీవో చందర్, డీపీవో జయసుధ, ఆర్డీవో రాజేంద్రకుమార్‌కు విన్నవించారు. డిచ్‌పల్లి మండలం ధర్మారంలో ఉన్న జ్యోతిబాపూలే హాస్టల్‌లో కూరగాయల టెండర్‌దారుడు విద్యార్థులకు అవసరమున్న మేర కూరగాయలు సరఫరా చేయడం లేదని, వంట మాస్టర్ లేకుండా హెల్పర్లతో వంట చేయిస్తున్నారని జాతీయ బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ప్రతాప్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి టెండర్‌ను రద్దు చేయాలని పేర్కొన్నారు.

ప్రజావాణి వినతులపై తక్షణమే స్పందించాలి

ప్రజాసమస్యలపై సత్వర పరిష్కారం కోసం రాష్ట్రస్థాయిలో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా.. జిల్లాలో ప్రజలు అందించే వినతులపై అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలకు సంబంధించి ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు.

మట్కా అడ్డాపై టాస్క్‌ఫోర్స్ దాడులు

- **రూ.10,400 నగదు. 6 సెల్‌ఫోన్లు సీజ్**

నిజామాబాద్ క్రైం, జనవరి 8 : జిల్లాకేంద్రంలోని ఒకటో టౌన్ లీస్ స్టేషన్ ఏరియాలో మట్కా బెట్టింగ్ నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ టీం సోమవారం దాడులు నిర్వహించింది. టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్చి కౌంపౌండ్ ఏరియాలో టాస్క్‌ఫోర్స్ సీఐ అంజయ్య ఆధ్వర్యంలో మట్కా స్థావరంపై దాడి చేశారు. మట్కా నిర్వహిస్తున్న బుకీ జునైద్‌తోపాటు మరో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.10,400 నగదుతోపాటు 6 సెల్‌ఫోన్లను సీజ్ చేశారు. మట్కారాయుళ్లను వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. దాడులు నిర్వహించిన వారిలో సిబ్బంది రాంచందర్, రాములు, సుధాకర్, గజేందర్, లస్మన్న, శంకర్ పాల్గొన్నారు.

యువకుడి దారుణహత్య

నరేశ్ (ఫైల్)

ఇందల్వాయి, జనవరి 8 : ఇందల్వాయి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వెంగల్‌పాడ్ గ్రామానికి చెందిన లొడ్య నరేశ్ (30) దారుణహత్యకు గురైనట్లు ఎస్సై మహేశ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తిర్మన్‌పల్లి గ్రామశివారులో, రైలుపట్టాల సమీపంలో బండరాళ్ల వద్ద గుర్తుతెలియని మృతదేహం ఉందన్న సమాచారం మేరకు సీఐ కృష్ణ సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహం నరేశ్‌దేనని గుర్తించారు. బండరాళ్లను ముఖంపై వేసి హత్య చేశారని వెల్లడించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా దవాఖానకు తరలించారు. మృతుడు కార్పెంటర్ షాపులో పనిచేసేవాడని, తరచూ మద్యం తాగేవాడని చెప్పారు. నరేశ్ తల్లి నీలాబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. మృతుడికి ఒక కూతురు ఉందని, భార్య ప్రస్తుతం గర్భిణిగా ఉండడంతో డెలివరీ నిమిత్తం పుట్టింటికి వెళ్లినట్లు చెప్పారు.

విద్యార్థులకు భగవద్గీత శ్లోకాల పోటీలు

నందిపేట్,జనవరి8: మండలకేంద్రంలోని కేదారేశ్వర ఆశ్రమం పలుగుట్టపై సోమవారం బాలాజీ సత్సంగ్ వెల్మల్ ఆధ్వర్యంలో 16వ వార్షికోత్సవం సందర్భంగా భగవద్గీత జిల్లా స్థాయి శ్లోకాల పోటీలను నిర్వహించారు. మంగిరాములు మహారాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఫైనల్ పోటీల్లో 13 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వర్ని మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాల, మల్లారెడ్డి సార్మక పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులకు జ్ఞాపిక, బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో బాలాజీ సత్సంగ్ వ్యవస్థాపకులు కృష్ణకుమార్, పి. శ్రీనివాస్ రావు, బొడ్డు సురేందర్ పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల అందజేత

దుప్పట్లు పంపిణీచేస్తున్న సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులు

బోధన్, జనవరి 8: బోధన్ డివిజన్ సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో పట్టణంలో సోమవారం వృద్ధులకు దుప్పట్లను పంపిణీచేశారు. పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బోధన్ డివిజన్ సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు మురహరి, ఉపాధ్యక్షుడు నర్సింహులు, మాశెట్టి నర్సయ్య, ప్రతినిధులు విఠల్‌రావు, కాకయ్య, కిషన్, వీరేశం, మున్సిపల్ కౌన్సిలర్ అంకు దాము పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

- **కుటుంబీకుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద కేసు నమోదు**

రుద్రూర్, జనవరి 8 : కోటగిరి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన సంపంగి మౌనిక (28) సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న మృతిరాలి కుటుంబీకులు, బంధువులు మౌనిక మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. మౌనిక తల్లి రాజాబాయి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు. మృతురాలికి భర్త మహేశ్, ఇద్దరు కుమారులు ఉన్నారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై

వాహనాల తనిఖీ

బాల్కొండ, జనవరి 8: మండల కేంద్రంలోని వన్నెల్(బి) వద్ద ఎస్సై గోపి సోమవారం వాహనాలను తనిఖీ చేశారు. బైక్‌పై వెళ్లే వారి వాహనపత్రాలను పరిశీలించారు. వాహనాలు అతివేగంగా నడిపి ప్రమాదాలకు గురి కావద్దని సూచనలు చేశారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

డబ్బులు ఇప్పించండి

భీమ్‌గల్, జనవరి 8: అసెంబ్లీ ఎన్నికల్లో వీడియో గ్రాఫర్లుగా విధులు నిర్వహించిన తమకు డబ్బులను త్వరగా ఇప్పించాలని కోరుతూ వీడియోగ్రాఫర్లు సోమవారం తహసీల్దార్ వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. డబ్బులు ఇవ్వడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని మండల వీడియో గ్రాఫర్లు పేర్కొన్నారు. మండల వీడియోగ్రాఫర్ల అధ్యక్షుడు బాస శ్రీనివాస్ సభ్యులు బాబు రావ్, రవి, నరేశ్, ఆనంద్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

భజన చేస్తున్న భక్తులు

బోధన్ రూరల్, జనవరి 8: కల్దుర్కిలో కురుమ సంఘం ఆధ్వర్యంలో వారి ఆరాధ్య దైవం ఖండోభ ఆలయ 15 వ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో భజన నిర్వహిస్తున్నారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కుర్మ సంఘం నాయకులు సిరిగిరి రాం, గౌరుగోండ, ఆశోక్ తదితరులున్నారు.

ఆన్‌లైన్ ప్రక్రియ పరిశీలన

బాల్కొండ, జనవరి 8: ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను మండల కేంద్రంలోని ఎంఆర్‌సీలో ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. సోమవారం తహసీల్దార్ శ్రీధర్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఆయన వెంట గ్రామపంచాయతీ కార్యదర్శి రజనీకాంత్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్ ఉన్నారు.

కొనసాగుతున్న దరఖాస్తుల ఆన్‌లైన్

మోర్తాడ్, జనవరి 8: ఎన్నో ఆశలతో ప్రజలు చేసుకున్న ఆరుగ్యారెంటీల దరఖాస్తుల ఆన్‌లైన్ కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగుతోంది. మండలంలో పది గ్రామాల నుంచి 11371 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ ఇందూర్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో సోమవారం సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. పల్లె వాతావరణాన్ని ప్రతిబింబించేలా విద్యార్థులు వివిధ సెట్లు వేశారు. పొలం, మంచె, గుడిసె, బావి, కోళ్లు, కోడిగుడ్లు, ఎడ్లు, ఎడ్లబండి, చావిడి, గొర్రెలు తదితర అంశాలకు రూపకల్పనచేశారు. సంప్రదాయం ప్రకారం భోగి మంటలు వేసి సంక్రాంతి సంబురాలను ప్రారంభించారు. బొమ్మల కొలువు ఏర్పాటుచేశారు. పొంగలి వండి అతిథులకు వడ్డించారు. చిన్నారులపై అతిథులు భోగిపండ్లు పోశారు. లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లక్ష్మీ బసవేశ్వరరావు, ఎంఈవో నాగనాథ్ మాట్లాడారు. కరస్పాండెంట్ కొడాలి కిశోర్, ప్రిన్సిపాల్ సుధారాణి, ఉపాధ్యాయులను వారు అభినందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్‌ల ప్రతినిధులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

– బోధన్, జనవరి 8

'అయోధ్య అక్షింతల' పంపిణీ

వర్నిలో అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

బోధన్‌లోని బురుడుగల్లీలో అక్షింతలు పంపిణీ చేస్తున్న నాయకులు

ధర్పల్లి/ శక్కర్‌నగర్/ రెంజల్ వర్ని, జనవరి 8 : అయోధ్య రాముడి పూజిత అక్షింతలు ధర్పల్లికి చేరుకోగా వీడీసీ ఆధ్వర్యంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. సోమవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని, కులాల వారీగా అక్షింతలను అందజేశారు. వాటిని ప్రతి ఇంటికీ పంపిణీ చేశారు. వర్ని మండలంలోని సత్యనారాయణపురం, వడ్డేపల్లి తదితర ప్రాంతాల్లో అయోధ్య రాముడి పూజిత అక్షింతలను రామభక్తులు ఇంటింటికీ పంపిణీ చేశారు. అంతకుముందు మంగళహారతులు, డప్పు వాయిద్యాల మధ్య గ్రామంలోని ప్రధానవీధుల్లో అక్షింతలను ఊరేగించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దండ్ల బాలరాజు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్ పట్టణంలో

బోధన్ పట్టణంలోని పోస్టాఫీస్, బురుడుగల్లీ, పాన్‌గల్లీ ప్రాంతాల్లో అయోధ్య పూజిత అక్షింతలను స్థానిక కాలనీవాసులు పంపిణీ చేశారు. పట్టణంలోని అనంతపద్మనాభ స్వామి ఆలయంలో భద్ర పరిచిన అక్షింతలను భజనల బృందం పాటలతో వెల్లి తీసుకుని వచ్చి కాలనీలోని ఇంటింటా పంపిణీ చేశారు. ఈనెల 22వ తేదీ వరకు ఈ అక్షింతలను పూజగదిలో ఉంచి, పూజించాలని సూచించారు.

రెంజల్ మండలం తాడ్‌బిలోలిలో అయోధ్య తీర్థ ట్రస్టు సభ్యుల ఆధ్వర్యంలో అంక్షితల శోభాయాత్ర నిర్వహించారు. సర్పంచ్ వెల్మల సునీతా నర్సయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రుద్రూర్‌లో ఉచిత చిల్డ్రన్ హెల్త్‌క్యాంపు

రుద్రూర్, జనవరి 8 : మండలకేంద్రంలోని విఠలేశ్వరాలయంలో చైతన్య చిల్డ్రన్ దవాఖాన– నిజామాబాద్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత చిల్డ్రన్ హెల్త్ క్యాంపు నిర్వహించారు. తన పుట్టినరోజు సందర్భంగా సొంతగ్రామమైన రుద్రూర్‌లో వైద్యశిబిరం నిర్వహించి, గ్రామంలోని సుమారు 400 మంది చిన్నారులందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేసినట్లు డాక్టర్ చిదుర నవీన్ తెలిపారు. అనంతరం విఠలేశ్వరాలయం వద్ద అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చిదుర వీరేశం, వ్యాపారవేత్త బచ్చు రాములు, కౌలాస్ గంగాధర్, హన్మంతు, విండో మాజీ చైర్మన్ పత్తి రాము, దవాఖాన సిబ్బంది పాల్గొన్నారు.

ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలి

ధర్పల్లి/ జక్రాన్‌పల్లి, జనవరి 8 : ప్రజాపాలన కార్యక్రమానికి సంబంధించిన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను గ్రామాల వారీగా త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని ధర్పల్లి ఎంపీడీవో లక్ష్మణ్ సూచించారు. ధర్పల్లి మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ఆయన సోమవారం పరిశీలించారు. ఈనెల 17వ తేదలోగా నమోదును పూర్తి చేయాలని సూచించారు. జక్రాన్‌పల్లి మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్, మండల పరిషత్ కార్యాలయంలో 20 మంది కంప్యూటర్ ఆపరేటర్లు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. కార్యక్రమాన్ని ఎంపీవో యూసుఫ్‌ఖాన్ పరిశీలించారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

నిజామాబాద్ స్పోర్ట్స్/ సిరికొండ, జనవరి 8 : తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ – నిజామాబాద్ డైరీ, క్యాలెండర్‌ను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సోమవారం ఆవిష్కరించారు. పుట్టినతేదీ రికార్డుల్లో లేని పెన్షనర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, 70 ఏండ్లు దాటిన వారికి క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ (అదనపు పెన్షన్) చెల్లించే విధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు చిత్రామిశ్రా, యాదిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ మకరంద్, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. సిరికొండ మండల విద్యావనరుల కేంద్రంలో పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఎంఈవో శ్రీనివాస్ సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు నరహరి, ప్రధానకార్యదర్శి మోజీరాం, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, గంగాధర్, వెంకట్రామ్, శంకర్, భీమరాజ్, శ్రీనివాస్, రాంచందర్, చారి, జవహర్, పీఈటీ నవీన్, సంతోష్ పాల్గొన్నారు.

24న జిల్లా స్థాయి వివేక ఉత్సవ పోటీలు

నిజామాబాద్ కల్చరల్, జనవరి 8 : నగరంలోని శివాజీనగర్‌లో ఉన్న శ్రీరామకృష్ణ విద్యానికేతన్ ఆధ్వర్యంలో వివేక ఉత్సవం పేరుతో యువతకు జిల్లాస్థాయి పోటీలను ఈనెల 24న నిర్వహించనున్నట్లు సమన్వయకర్త సముద్రాల మధుసూదనాచారి ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ యువజన దినోత్సవంలో భాగంగా ఉపన్యాస, వ్యక్తిత్వ నిర్మాణ ఆధారిత పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ. 5 వేలు, ద్వితీయ బహుమతి రూ. 2వేలు, తృతీయ బహుమతి రూ. వెయ్యి అందజేస్తామని తెలిపారు. పేర్ల నమోదు, మరిన్ని వివరాల కోసం 9290 449389 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

రుద్రూర్, జనవరి 8 : కోటగిరి మండలంలోని అడ్కాస్‌పల్లి, దేవునిగుట్ట గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ వివరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సర్పంచ్ మెగావత్ శాంతాబాయి పుండలీక్, అడ్కాస్‌పల్లి సర్పంచ్ రామకృష్ణ, ఎంపీవో మారుతి, ఏపీవో గంగారాం తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేల స్థావరంపై దాడి

రుద్రూర్, జనవరి 8 : పొతంగల్ మండలకేంద్రంలోని మంజీరా శివారులో కోడి పందేల స్థావరంపై టాస్క్‌ఫోర్స్ అధికారులు సోమవారం దాడి చేశారు. మంజీర ప్రాంతంలో కోడి పందేలు నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించి, నలుగురు నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. మూడు పందెం కోళ్లతోపాటు 29 వేల 170 రూపాయల నగదు, నాలుగు సెల్‌ఫోన్లు, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అధికారులు తెలిపారు.

ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

ఫుడ్‌ఫెస్టివల్‌లో పాల్గొన్న విద్యార్థినులు

రుద్రూర్, జనవరి 8 : కోటగిరి మండలకేంద్రంలోని శ్రీవేద పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల తినుబండారాలను ఇంటి నుంచి పాఠశాలకు తీసుకువచ్చి ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తేళ్ల రవికుమార్, ఉపాధ్యాయులు నిర్మల, రేష్మ, చంద్రకళ, సాయిపవన్, సాయినాథ్, నాగరాజు, రమేశ్, భీమ్‌రావు, షామిలీ, సంగీత, గౌతమి, సంధ్య, శ్రావణి, మాధవి, పూజ, శ్రీలత, ప్రవళిక, నందిని, సంగీత, శిరీష, అశ్విని, నిషిత, సౌజన్య, నవనీత తదితరులు పాల్గొన్నారు.

ఒరిజినల్ గుర్తింపు కార్డులు తప్పనిసరి

శక్కర్‌నగర్, జనవరి 4: ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసే మహిళలు ఒరిజినల్ గుర్తింపు కార్డులు తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని బోధన్ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయంలో అవగాహన కల్పిస్తున్నప్పటికీ కొందరు మహిళలు ఒరిజినల్ కార్డు లేకుండానే ప్రయాణాలు చేస్తున్నారని, దీంతో తోటి ప్రయాణికులతో పాటు ఆర్టీసీ అధికారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నదని ఆయన పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఏ ఒరిజినల్ గుర్తింపు కార్డు అయినా ఈ పథకానికి వర్తిస్తుందన్నారు. కొందరు మహిళలు జిరాక్స్ కాపీలు, స్మార్ట్ ఫోన్లలో ఉన్న కాపీలను చూపిస్తున్నారని, వీటిని కండక్టర్లు అనుమతించడం లేదని, దీంతో ప్రయాణికులు వాదనకు దిగుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని మహిళలు గుర్తించి ఒరిజినల్ గుర్తింపు కార్డులు అందుబాటులో ఉంచుకోవాలని, ఆర్టీసీ అధికారులు, కండక్టర్లు, డ్రైవర్లకు సహకరించాలని కోరారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడి మృతి

ప్రవీణ్ కుమార్(ఫైల్)

ఆర్మూర్‌టౌన్, జనవరి8: ఆలూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న అమరవాజి ప్రవీణ్ కుమార్(55) సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. జిల్లా కేంద్రంలో నివాసముండే ప్రవీణ్ కుమార్ సోమవారం ఉదయం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు ప్రైవేట్ దవాఖానకు తరలించి చిక